**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 21-11-2017.**

# ప్రమాదంలో మృతి చెందిన ఏ.ఆర్.ఎస్.ఐ. శ్రీ ఎం.కె.దుర్గారావు కుటుంబానికి రూ.20 లక్షల ప్రమాద భీమాను అందించిన యాక్సిస్ బ్యాంక్

సమాజంలో పోలీసు శాఖ ప్రజలకు చేస్తున్న విశిష్టమైన సేవలను గుర్తించిన యాక్సిస్ బ్యాంక్ వారు, పోలీసు శాఖ సిబ్బందికి ప్రత్యేక జీతభత్యాల ప్యాకేజీని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో ది.16.08.2017న పోలీస్ శాఖకు సంబంధించి యాక్సిస్ బ్యాంక్ వారితో అంగీకార ఒప్పందం కుదిరింది.

**యాక్సిస్ బ్యాంక్ వారు పోలీస్ శాఖ సిబ్బందికి ఇచ్చే ప్రయోజనాలు :**

1) ప్రమాద భీమా మరియు టెర్రరిజం, నక్సలిజం మరియు మాబ్ విధులు నిర్వహిస్తు మృతి చెందిన పోలీసు సిబ్బందికి రూ.30 లక్షల వ్యక్తిగత భీమా
2) శాస్వత అంగవైకల్యం ప్రమాద భీమా భద్రత రూ.30 లక్షలు
3) రూ. 5 లక్షల వరకు పాక్షిక అంగవైకల్య భీమా భద్రత
4) రూ.1 కోటి విమాన ప్రయాణ భీమా భద్రత
5) రూ.1 లక్ష వరకు ఒకొక్కరికి ఉచిత ఉన్నత విద్య భీమా భద్రత (వారి పిల్లలకు) 4 సం॥ల వరకు
6) ఉద్యోగ విరమణ తర్వాత కూడా పైన ఉదహరించిన సధుపాయాలన్నీ వారి యొక్క జీతం ఖాతను, పించను ఖాతాలోకి మార్చుకున్నచో వర్తించే విధంగా

ఈ క్రమంలో ది.07.08.2017న విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లో ఏ.ఆర్.ఎస్.గా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎం.కె.దుర్గారావు, (నెం.6124) యాక్సిస్ బ్యాంక్ నందు ఖాతాను ప్రారంభించారు. ది.10.08.2017న వి.ఐ.పి. భద్రతా విధులు నిర్వహణ నిమిత్తం శ్రీ దుర్గారావు గారిని పంపడం జరిగింది. విధులు ముగించుకుని అదే రోజు రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో విజయవాడ సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ నుండి మంగళగిరిలో తన ఇంటికి వెళ్ళేందుకు మోటారు బైక్‌పై బయలుదేరిన శ్రీ దుర్గారావు గారు, జాతీయ రహదారి వడ్డేశ్వరం గ్రామం వద్ద ఒక వ్యక్తి మద్యం సేవించి అడ్డుగా రాగా ఆ వ్యక్తిని తప్పించబోయి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అనంతరం వారధి దాటిన తరువాత ఉన్న మణిపాల్ హాస్పటల్‌లో చికిత్స పొందుతూ ది.10.08.2017న ఆయన మృతి చెందారు.

ఈ నేపథ్యంలో శ్రీ దుర్గారావు గారు మరణించే సమయానికి యాక్సిస్ బ్యాంక్ వారితో పోలీస్ శాఖ వారి అంగీకార ఒప్పందం ప్రక్రియ పూర్తి కానపటికీ శ్రీ దుర్గారావు కుటుంబానికి ప్రమాద భీమా క్రింద రూ.20 లక్షల ఇచ్చేందుకు ముందుకు రావడం చాలా అభినందనీయం.

శ్రీ దుర్గారావు (59 సం॥లు) 1981వ సంవత్సరంలో పోలీస్ శాఖలో చేరి, వివిధ విభాగాల్లో అంకిత భావంతో సమర్ధవంతమైన సేవలు అందించారు. శ్రీ దుర్గారావు గారి భార్య శ్రీమతి ఎం.ఇంధిరా గారు కాగా వివాహమైన ముగ్గురు కుమారులు 1) నాగ రాజేష్, 2) నాగ నరేష్ మరియు 3) నాగ మహేష్‌లు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారితో పాటు, అడ్మిన్ డిజిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి. రమేష్ బాబు గారు, హెడ్‌క్వార్టర్ ఏసిపి శ్రీ కోటేశ్వరారావు ఎ.ఓ శ్రీ రాజా భాస్కర్ గారు, ఎఆర్ సిబ్బంది మరియు యాక్సిస్ బ్యాక్ అధికారు పాల్గోన్నారు.

-- xx --